


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 9 ఏప్రిల్ 2025 పేజీలు 10


# అనుమతులు నిల్..!

## • హయత్ నగర్ డివిజన్‌లో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు • పట్టించుకోని అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలో ఎక్కడబడితే అక్కడ రేకుల పైకప్పుతో కొందరు యజమానులు ఏకంగా షావులను నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు. చకచకా నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ షావులకు, ఇతరులకు కిరాయికి ఇచ్చి రూపాయలు లక్షలలో పోగు చేసుకుంటున్నా, అధికారులు, సిబ్బంది తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండిపడుతుంది. హయత్ నగర్ డివిజన్లో..హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఇన్ఫర్మేషన్ కాలనీలో యథేచ్ఛగా అనుమతులు లేని నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ వందల సంఖ్యలో ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డుతో షెట్టర్లు వేసి షావులు దర్శనమిస్తున్నాయి. వీటిలో వివిధ వ్యాపార, వాణిజ్య లావాదేవీలు యథేచ్ఛగా కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఈ దుకాణ సముదాయాల నుంచి ప్రభుత్వానికి ఎలాంటి పన్ను రావడం లేదు. ముఖ్యంగా వీటిని కట్టడి చేయడానికి టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

### శ్రీవీర హనుమాన్ విజయయాత్ర బందోబస్తుపై

# పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

## నిర్వహించిన సి.పి. సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 12వ తేదిన నిర్వహించే శ్రీవీర హనుమాన్ విజయ యాత్రను పురస్కరించుకుని నిర్వహించే పోలీసు బందోబస్తు ఏర్పాట్ల గురించి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మంగళవారం తన కార్యాలయంనుంచి ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో వీర హనుమాన్ విజయ్ యాత్ర సందర్భంగా చోటుచేసుకున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకుని పెద్ద ఏత్తున భారీ బందోబస్తు ఏర్పాట్లపై కిందిస్థాయి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించి,వారికి తగిన సూచనలు చేశారు. చిన్న ఊరేగింపును అనుసంధానంఅయ్యే కూడలివద్ద ప్రత్యేకంగా నిఘాను ఏర్పాటు చేయాలని, మతపరమైన ప్రదేశాలవద్ద,సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా అదనపు బలగాలను మోహరించి,నిరంతరం నిఘాను కొనసాగించాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యగా సంబంధిత పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు శ్రీవీర హనుమాన్ విజయ్ యాత్ర ప్రారంభం అయ్యే ప్రధాన మార్గం అయిన గౌలిగూడలోని శ్రీ రామ మందిరంనుంచి యాత్ర ప్రారంభంఅయి,సికింద్రాబాద్ బైబిల్ హౌజ్‌నుంచి తాడ్‌బన్‌లోని హనుమాన్ టెంపుల్‌వరకు కొనసాగుతున్నందుకు,ఈ మార్గంను పూర్తిగా పరిశీలించి, ఏదైనా అవాంతరాలు ఉన్న చోట సబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని, ఊరేగింపులో డి.జె.సిస్టమ్‌లను ఉపయోగించకుండా ,భక్తుల ఆరోగ్యంపట్ల వారికి తగిన మేలు చే సినట్లు అవుతుందని యాత్ర నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. ఫైర్ క్రాకర్లు పేల్చడం,బాలసారులపై వేయడం లేదా గులాల్ రంగు చల్లడం చేయవద్దని,గత అనుభవాలను దృష్టిలో మిగతా 2లో

## పూలే జయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా చిన్న శ్రీశైలం యాదవ్ నియామకం

- ఏప్రిల్ 11న ఫిలింనగర్ లో పూలే జయంతి వేడుకలు
- ఏప్రిల్ మాసం బడుగులకు పవిత్ర మాసం
- నగరంలో రెండు ఎకరాల్లో పూలే స్మృతి వనాన్ని నిర్మించాలి
- 200 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి
- విగ్రహ ఏర్పాటుపై బీఆర్ఎస్ కు 100 వినతి పత్రాలు అందజేశాం
- పూలేకు కేసీఆర్ ఏ రోజు దండ వేయలేదు
- ఇందిరా పార్కులో కవిత దీక్ష ... కొంగ దీక్ష
- బీఆర్ఎస్ రజితోత్సవంలో బీసీలకు ఆ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం, అధికారాన్ని కోల్పోయిన వెంటనే పూలే విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఇందిరా పార్కులో ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయడం హాస్యాస్పదంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత కేసిఆర్ కుటుంబానికి లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో పూలే జయంతి ఉత్సవాలపై బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారవు గణేష్ చారి మిగతా 2లో

### ఫోక్సో కేసులో నేరేడుమెట్

# కోర్ట్ సంచలన తీర్పు

- నిందితునికి 20 ఏళ్లు జైలు శిక్ష... 5000 జరిమానా
- కోర్టు తీర్పుతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఉప్పల్ మేజర్ న్యూస్ ప్రతినిధి :ఓ మైనర్ బాలికపై జరిగిన అత్యాచార కేసులో నేరడ్ మెట్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫోక్సో స్పెషల్ కోర్టు సంచలనమైన తీర్పునిచ్చింది. నిందితుడిని దోషిగా తేలుస్తూ 20 సంవత్సరల జైలు శిక్షతోపాటు ఐదువేల జరిమానా బాధితురాలికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కోర్టు హుకుం జారీ చేసింది. దీంతో పలుగురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా 2021 వ సంవత్సరం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మీర్పేట్ కు చెందిన బచన్ ప్రసాద్ షా (68) బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు నాచారం పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పక్కాగా దర్యాప్తు చేసి చట్టపరమైన పత్రాన్ని కోర్టుకు సమర్పించారు.దింతో నేరడ్ మెట్ స్పెషల్ కోర్టు తీర్పు వేలు వరించింది.

## పూలే జయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా చిన్న శ్రీశైలం యాదవ్ నియామకం

**మొదటి పేజీ తరువాయి :**
అధ్యక్షతన నిర్వహించిన బీసీ నేతల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 11న జరిగే 198వ పూలే జయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా చిన్న శ్రీశైలం యాదవును నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించి ఆయన నియామకాన్ని అధికారికం చేశారు. అనంతరం మాట్లాడుతూ.... పూలే స్మృతి వనాన్ని సెక్రటేరియట్ సమీపంలో రెండు ఎకరాల్లో నిర్మించి 120 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పూలే రాష్ట్రంలోని 60 శాతం బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ వర్గాలకు ఐకాన్ గా నిలిచారని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్రస్థాయి ఉత్సవంగా ఏప్రిల్ 11న ఫిలింనగర్ లో పదివేల మందితో నూతన పూలే దంపతుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు వారి ఏడడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను ఏడాది పాటు రాష్ట్రములోని 119 నియోజకవర్గాల్లో విగ్రహాలను నెలకొల్పి నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పూలేకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పది ఏళ్లలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయని బీఆర్ఎస్ పార్టీ ,నేడు బీసీల గురించి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తమ సంఘం తరవున గతంలో కెసిఆర్ ప్రభుత్వానికి దాదావు 100 వినతి పత్రాలను పూలే విగ్రహ ఏర్పాటు కోసం అందజేసిన, పెడచెవిన పెట్టారని ఆవేదన చెందారు. నాడు స్పందించని ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత, నేడు ధర్నా చౌక్ లో పూలే విగ్రహం కోసం దీక్ష చేయడం విడ్డూరమని ధ్వజమెత్తారు. బీసీలను తలచే నైతిక అర్హత కేసిఆర్ కుటుంబానికి లేదని హెచ్చరించారు. ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభలో తమ పార్టీలోని బీసీలకు ఆ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని కోరారు. పూలే దంపతుల విగ్రహానికి ఏనాడు పూలమాలవేయని కేసీఆర్ ప్రస్తుతం బీసీల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలువురు బీసీ నేతలు చిన్న శ్రీశైలం యాదవును పూలమాలలు , శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షుడు రావులకోల్ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ కుమార్, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు గంగిరెద్దుల నరసింహ, నాయకులు శ్యామ్, ఎల్లన్న ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవీర హనుమాన్ విజయయాత్ర బందోబస్తుపై
# పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**మొదటి పేజీ తరువాయి :** ఉంచుకుని విజయ్ యాత్ర ముగిసిన తర్వాత ,తిరుగు ప్రయాణంలో వెళ్ళేటపుడు సమయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. రెచ్చగొట్టే బ్యానర్లను ప్రదర్శించరాదని,పరిమిత సంఖ్యలో వాహనాలను ఉపయోగించి, ఇతర వర్గాల ప్రజలకు ఏలాంటి ఆటంకం కలుగకుండా చూసుకోవాలన్నారు. పోలీసు శాఖ ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాలను వినియోగం అనుమతించబడదు అని కచ్చితంగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. సోషల్ మీడియాల పుకార్లను నమ్మవద్దని, రెచ్చగొట్టే పోస్ట్‌లు,ఫేక్ మెసెజ్‌లను వ్యాప్తి కాకుండా చూసుకోవాలన్నారు. యాత్ర లో పిక్ పాకెటింగ్ ,చైన్ స్నాచింగ్‌లు జరుగకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో నగర అదను సి.పి. విక్రమ్ సింగ్ మాన్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. ఎస్.చైతన్యకుమార్,ఐ.టి.సెల్ డి.సి.పి. పుష్ప,పలువురు జోన్ల డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
### పార్టీ నేతలకు పులిపాటి రాజేశ్ కుమార్ ఆదేశం




చార్మినార్, మేజర్ న్యూస్: ఏఐసీసీ ఆదేశాల మేరకు, టీపీసీసీ తీసుకున్న జై బావు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులకు బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ ఆధేశించారు. బహదూర్పురా నియోజకవర్గంలోనున్న అన్ని డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులతో దూద్ బౌలి లో పులిపాటి రాజేశ్ కుమార్ సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భీం రావు అంబెద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంటున్నాయని, ఈ సందేశాన్ని గడప గడపకు వెళ్లి వివరించాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు తెలుసుకోవడానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగ పాడుతుందని వారి సమస్యలను పార్టీ దృష్టి కి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి వారి సమస్యలను తీర్చేటట్టు ప్రయత్నించాలని సూచించారు. ఈ పాదయాత్రలని పర్యేక్షించడానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ని బహదూర్పురా నియోజిక వర్గానికి పర్యేక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నియమించిందని, వారి సూచనా, సలహాలతో ఈ జై బావు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని విజవంతంగా నిర్వహించాలని పులిపాటి రాజేశ్ కుమార్ ఆదేశించారు. ఈ సమావేశంలో బహదూర్పురా నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు ఎం.డీ. నజీర్ ఖాన్, భాను చందర్ యాదవ్, హామీరుద్దీన్, నసీర్ ఫారూకీ, గులాం నబి, అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులూ అబేద్ అలీ, మీర్ మొహమ్మద్ తది తరులు పాల్గొన్నారు.

### మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ట్రక్కు ఢీకొని
# ట్రాఫిక్ హెూంగార్డు మృతి

- అదుపు తప్పి ట్రాఫిక్ అంబ్రెల్లాను ఢీకొన్న ట్రక్కు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




మియాపూర్,మేజర్ న్యూస్ : మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూసుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్పల్లి భరత్ నగర్లో బియ్యం బస్తాలను అన్లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్ను ఢీకొట్టింది. దీంతో అది అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై



పడింది. హోంగార్డ్ సింహాచలం తలకు తీవ్రమైన గాయం కాగా, రాజవర్ధన్ కుడి చెయ్యి భుజంలో ఫ్రాక్చర్ అయింది. విజేందర్కు స్వల్ప గాయాలయ్యాయి. క్షత గాత్రులను వైద్యం నిమిత్తం మదీనాగూడలోని ఓ ప్రైవేటు దవాఖానకు హాస్పటల్కు తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. మిగిలిన ఇద్దరూ గాయాలతో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. లారీ డ్రైవర్ను సదాశివపేటకు చెందిన శ్రీనివాస్గా గుర్తించారు. నిర్లక్ష్యం, అతి అతివేగం వల్లే ప్రమాదం జరిగిందన్నారు. మృతుడు సింహాచలం స్వస్థలం శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస అని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఇన్ఫినిటీ డైమండ్‌ను విడుదల చేసిన డా.జై మదన్





మాదాపూర్,మేజర్ న్యూస్ : అక్షయ తృతీయ రోజున, ప్రముఖ జ్యోతిషం డాక్టర్ జై మదన్తో కలిసి, ఆభరణాల బ్రాండ్ శ్రేయస్సు కోసం ఇన్ఫినిటీ డైమండ్ ని విడుదల చేసింది. లక్ష్మీదేవి (అష్ట లక్ష్మి) యొక్క అష్ట స్వరూపాల నుండి ప్రేరణ పొందిన నో దోషం డైమండ్, త్రయోదశి శ్రేయస్సు శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన సున్నితమైన కస్టమ్ కట్ ఇన్ఫినిటీ డైమండ్. ఇందులో ఒక జత వజ్ర చెవిపోగులు మరియు 18 బంగారంతో చేసిన వజ్రపు లాకెట్టు సెట్ ఉన్నాయి. జ్యోతిష్య ప్రాముఖ్యత కలిగిన రోజు అక్షయ తృతీయ, సాంప్రదాయకంగా భారతీయ గృహాల్లో ఆభరణాలను కొనుగోలు చేయడానికి శుభ సమయంగా పరిగణించబడుతుంది. ఈ శుభ రోజున కొనుగోలు చేయాలనే కోరికను తీర్చుకుంటూ, జ్యోతిషశాస్త్ర అసమతుల్యత గురించి ఆందోళన చెందకుండా వజ్రాలను కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది వినియోగదారులను ప్రోత్సహించాలని అన్నారు

### నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో
# వెకేషన్ నేషన్




హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : నెక్సస్ హైదరాబాద్ మాల్ ఏప్రిల్ 11 నుండి మే 11, 2025 వరకు జరిగే ప్రత్యేక ప్రయాణ-నేపథ్య ఉత్సవం వెకేషన్ నేషన్ ద్వారా షాపింగ్ చేసేవారికి ప్రయాణ థ్రిల్ను అందిస్తుంది. ఈ కార్యక్రమం లగ్జరీ లగేజీ, డిజైనర్ సన్ గ్లాసెస్, స్టైలిష్ ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు వినూత్నమైన ట్రావెల్ గాడ్జెట్లు వంటి ప్రయాణ అవసరాలను కలిగి ఉన్న ప్రత్యేకమైన షాపింగ్ వినోద అనుభవాన్ని అందిస్తుంది. సందర్శకులు ప్రామాణికమైన ప్రపంచ రుచులతో కూడిన ఆహార ఉత్సవంలో పాల్గొనవచ్చు ఫోటోగ్రఫీ మాస్టర్క్లాస్లు, ఆగ్మెంటెడ్ రియాలిటీ అడ్వెంచర్లు మరియు టూరిజం ఎక్స్పోలతో సహా ఇంటరాక్టివ్ అనుభవాలను ఆస్వాదించవచ్చు. షాపింగ్ను మరింత ఉత్తేజపరిచేందుకు, కస్టమర్లు షాప్ విన్ పోటీలలో పాల్గొనవచ్చు, అదృష్ట విజేతలు ఇంటికి ప్రయాణ-నేపథ్య బహుమతులు ప్రత్యేకమైన మెగా రివార్డులను పొందుతారని నిర్వాహకులు తెలిపారు.

## హెూంగార్డ్ సింహాచలం మృతి పట్ల ఎమ్మెల్యే గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న సింహాచలం మృతి పట్ల ఎమ్మెల్యే గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై వేగంగా దూసుకువచ్చిన లారీ వలన అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ సింహాచలం మృతి చెందడం చాలా బాధకరమైన విషయమని అన్నారు. , వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని , వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరవున సహాయం అందేలా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. అదేవిధంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికెందేర్,రాజవర్ధన్ లు కూడా త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.

## ఆచార్య బిరుదురాజు రామరాజుకు శతజయంతి నివాళి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థి దశలో నిజాము వ్యతిరేక పోరాటయోధునిగా,దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి జానపద విజ్ఞాన పరిశోధకులుగా, తెలుగు ఆచార్యులుగా ఆచార్య బిరుదురాజు రామరాజు చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కీర్తించారు.తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో ఆచార్య బిరుదు రాజు రామరాజు శతజయంతి ఉత్సవం జరిగింది.పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ రామరాజు తమకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో స్నాతకోత్తర స్థాయిలో పాఠాలు బోధించారని గుర్తు చేసుకున్నారు. సురవరం ప్రతాపరెడ్డి జీవితం, సాహిత్యం అనే అంశంపై పరిశోధన సాగించి అందించిన పుస్తకం చదివి మెచ్చుకున్నారని అన్నారు.వక్తగా పాల్గొన్న శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం కార్యదర్శి టి. ఉదయవర్లు మాట్లాడుతూ, రామరాజు గొప్ప పరిశోధకులుగా, అధ్యాపకులుగా, అనేక సంస్కృత, తెలుగు ప్రాచీన గ్రంథాల అన్వేషణ, పరిష్కరణ కర్తగా అందించిన సేవలు బహుముఖీనమైనవని తెలిపారు.రామరాజు మనుమరాలు, తెలుగు విశ్వవిద్యాలయ నృత్య శాఖ అధ్యక్షురాలు డాక్టర్ కే రత్న శ్రీ మాట్లాడుతూ, తాత డా సి. నారాయణ రెడ్డి తో కలిసి తొలినాళ్లలో కవితలు అందించి రామనారాయణ కవులలో ఒకరుగా పేరుపొందారని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సూచనపై రాజకీయాలను, ఇతర రంగాలను వదిలి తెలుగు ఆచార్యులుగా, పరిశోధకులుగా కొనసాగారని తెలిపారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు.ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ. సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

## విద్యార్థులు బాగా చదివి, మంచి ఫలితాలు సాధించాలి : హబీబుద్దీన్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యార్థులు బాగా చదివి, మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మల్కాజి గిరి సర్కిల్ ప్రధాన కార్యదర్శి హబీబుద్దీన్ అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ లోని 'నూరి అబ్రారి స్కూల్' వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే బాగా కష్టపడాలని, ముఖ్యం గా ఇష్టపడి చదవాలని అప్పుడే మీరు ఆశించిన ఫలితాలు మీకు దక్కుతాయన్నారు. ఆ దిశగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని హబీబుద్దీన్ సూచించారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థు లను ఆయన అభినందిస్తూ, వారికి పాఠశాల తరుపున ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్ హుస్సేన్,నూరీ నవాబ్ సాహేబ్ ట్రస్ట్ సభ్యులు, పేరంట్స్ షౌకత్, అక్బర్, మహ్మద్ ఇర్ఫాన్, సోహిల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వధూ- వరుల వివాహ పరిచయ వేదిక



కాప్రా:మేజర్ న్యూస్ :ఈ నెల 13న జరిగే రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూ - వరుల వివాహ పరిచయ వేదికను బ్రాహ్మణులు అందరు సద్వినియోగం చేసుకోవాలనీ ఈసీఐఎల్ భవానీ వివాహ వేదిక "నిర్వాహకులు భవాని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 13న కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో భవానీ వివాహా పరిచయ వేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ వధూ- వరుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఉదయం 10 నుండి నుండి సాయంత్రం 4 వరకు కొనసాగుతుందని, ఆసక్తి గలబ్రాహ్మణులు అందరు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9704656103/ 9848888064 ల ద్వారా సంప్రదించవచ్చున్నారు.ఇతర వివరాలను www. bhavanimatrimony website తెలుసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9533608887 నంబర్లలో సంప్రదించి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## రామ్ నరేష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



హైదర్ నగర్ మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేశ్ నగర్ కాలనీ లో పలు సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కాలనీ లో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజి వ్యవస్థను మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని గాంధీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాం నరేష్ నగర్ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. దశల వారిగా అభివృద్ధి పనులు చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని తెలిపారు. మంచి నీటి వ్యవస్థను. అదేవిధంగా అలీ తలబ్ చెరువును త్వరలోనే సుందరికరణ పనులు చేపట్టి పూర్తి చేస్తానని అన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యా వాలంటీర్‌ను సన్మానించిన మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ మధుకర్ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్స్ పిల్లలకు ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ హాజరై విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యా వాలంటీర్ ను సన్మానించి పిల్లలు చక్కటి విద్యా బుద్దులు నేర్చుకొని తల్లిదండ్రులు గురువులు గర్వించేలా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సత్యనారాయణ, స్వర్ణ , బిజెపి కూకట్పల్లి నియోజకవర్గం కన్వీనర్ శ్రీకర రావు , బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ , జనరల్ సెక్రెటరీ రాము, సీనియర్ నాయకులు సదానంద్ , ప్రేమ్ , గుడిమెట్ల సాయి , తోట ప్రశాంత్ , తోట సాయి గణేష్ , సమీర్ శర్మ , లోహిత్ , సాత్విక్ . తదితరులు పాల్గొన్నారు

## విడిసిల అరాచాకాలను ప్రభుత్వం అరికట్టాలి

### గౌడ ఐక్య సాధన సాధన సమితి రాష్ట్ర కమిటి డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ లో శ్రీరామ నవమి సందర్భంగా గౌడ కుటుంబాలకు సంబంధించిన మహిళల గుడి బహిష్కరణ దారుణమని, దీన్నీ అన్నీ వర్గాల ప్రజలు ఖండించాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్య యుగాలనాటి సంప్రదాయాలు నేటికి గ్రామల్లో అమలవడం దారుణమని సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ... తాళ్ల రాంపూర్ లో గ్రామ అబివృద్ది కమిటి అడిగిన డబ్బులు ఇవ్వనందుకు గ్రామ బహిష్కరణ చేపట్టిందని తెలిపారు.కల్లుగీత దారుల కుటుంబాలకు రక్షణ లేకుండ పోయిందని అన్నారు. తాళ్ల రాంపూర్ సందర్శన చేసిన గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటి వాస్తవలను జిల్లా యంత్రాంగానికి నివేదిక రూపంలో అందించిందినట్లు చెప్పారు.నిజామాబాద్ లో గ్రామ అభివృద్ధి కమిటిల పేరుతో గౌడ సామాజిక వర్గం పైన దాడి గత పదేళ్ల నుండి అదికమైంది అన్నారు.దీనికి కారణం ఒక సామాజిక వర్గం కక్ష కట్టి కల్లుగీత దుకాణాలు నిర్వహించే గౌడుల ఆర్థిక మూలాలను దెబ్బ తీసే విధంగా కుట్రలు పన్నినట్లు తెలిపారు. ఈ సామాజిక వర్గం వక్ర బుద్ధిని ప్రభుత్వము, పోలీస్ అధికారులు అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న వరంగల్ రజతోత్సవ సభకు ప్రతి కార్యకర్త సైనికుడిలా తరలిరావాలని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న రజతోత్సవ సభకు సంబంధించిన దిశా నిర్దేశం సమావేశంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, వాణి దేవి, శంబీపూర్ రాజు సమావేశంలో ఎరబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలు నమ్మి మోసపోయమని గ్రహించారని అన్నారు. రజతోత్సవ సభకు ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి వేలాదిమంది కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తరలి వెళు తున్నట్లు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం-బాధితులకు కార్పొరేటర్ అండ

### బాధితులకు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందచేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై, నిరాశ్రయులైన బాధితులకు మానవతా ధృక్పదంతో స్థానిక కార్పొరేటర్ అండగా నిలిచి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇంది రా నెహ్రూ నగర్ కు చెందిన రాజు, బాలమణి ఇంట్లో ఈ నెల 4 వ తేదీ శుక్రవారం షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఈ ఘటనలో వీరి ఇల్లు పూర్తిగా కాలిపోయి రోడ్డు పాలైనారు.అంతే గాకుండా ఇంట్లో ఉన్న విద్యుత్ పరికరాలతో పాటు నిత్యవసర సరుకులు కాలి బూడిదైనాయి. సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదే శాల మేరకు గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ దంపతులు మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీ లించారు. బాధితులను పరామర్శిం చారు. మీకు ఏ సహాయం కావాలన్నా మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ధైర్యం గా ఉండాలంటూ బాధితురాలు బాలమణికి రూ 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
బుధవారం
9 ఏప్రిల్ 2025

# వనస్థలిలో బిజెపి భారీ ర్యాలీ

- బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ
- పెద్ద ఎత్తున హాజరైన భాజపా శ్రేణులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలతో పాటు, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం వనస్థలిపురంలో బిజెపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. మొదట ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవీ ఆలయంలో వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున చేరుకున్న బిజెపి శ్రేణులతో కలిసి వనస్థలిపురం నుండి యం.ఇ రెడ్డి గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యం.ఇ రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు అటల్ బిహారీ వాట్ పాయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. పెద్ద ఎత్తున హాజరైన బిజెపి కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య వనపల్లి శ్రీనివాస్డ్డి జిల్లా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డా. లక్ష్మన్, అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నాయకులు కాసం వెంకటేశ్వర్లు, కార్పోరేటర్‌లు, బిజెపి నాయకులు హాజరైయ్యారు.

## కత్తితో వ్యాపారులను బెదిరిస్తున్న రౌడీషీటర్- నేరగాడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కత్తిని చూయించి, వ్యాపారులను బెదిరించి బలవంతంగా డబ్బులను డిమాండ్ చేస్తున్న ఓ రౌడీషీటర్‌ను,మరో పాత నేరగాడిని పట్టుకుని వారివద్దనుంచి ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ..గోల్కొండ రేషంబాగ్‌లోని షా గల్లీ జె.పి.ఫంక్షన్ హాల్‌కు చెందిన,స్థానిక రౌడీషీటర్, ఏ.సి.టెక్నిషియన్ సయ్యద్ నవాజ్ (22),గోల్కొండ బంజార దర్వాజాకు చెందిన ఖాజ మోయునుద్దీన్ ఖాన్ (34)లు స్నేహితులు. రౌడీషీటర్ సయ్యద్ నవాజ్‌మీద హత్యయత్నం,బెదిరింపులు,దొంగతనాలు,అక్రమంగా మారణాయుధాలను ధరించిన పలు కేసులు నమోదు అయి ఉన్నాయని ఆయన తెలిపారు. మరో నిందితుడు అయిన ఖాజా మోయునుద్దీన్ కూడ హత్యయత్నం,బెదిరింపులు,అక్రమంగా మారణాయుధాలను కలిగి ఉండడం,దురవ్యాసనాలకు బానిసై,విలాసవంతమైన జీవితానికి అలవాటుపడేవాడని ఆయన చెప్పారు. వీరిద్దరుకల్సి బడాబజార్‌వద్దగల ఓ గొడ్డు మాంసం దుకాణంవద్దకువచ్చి,దుకాణం యాజమానిని డబ్బు డిమాండ్ చేయడంతో, అందుకు నిరాకరించడంతో,వారిద్దరుకల్సి కత్తితో దుకాణం యాజమానిని బెదిరించిన సమాచారం తమ పోలీసులకు విశ్వాసనీయంగా అందడంతో, హుటాహుటీన తమ పోలీసులు ప్రత్యేకంగా గోల్కొండ పోలీసులతోకల్సి వీరిద్దరిని పట్టుకుని,వారినుంచి ఓ కత్తిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిద్దరిని గోల్కొండ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, ఎస్.ఐ. బి. అజీత్‌సింగ్, సిబ్బంది,గోల్కొండ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పాజిటివ్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మా శాకీర్, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



# పర్మిట్ రూమ్‌లు చట్టబద్ధమైనవే: వైన్ డీలర్స్ అసోసియేషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బార్ ఓనర్స్ అసోసియేషన్ తమపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు మంగళవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడారు. వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూములు బార్ షాప్ ల మాదిరిగా పనిచేస్తున్నాయని అనడంలో సరికాదని అన్నారు. తెలంగాణ బార్ రెస్టారెంట్ అసోసియేషన్ చేసిన ఆరోపణలు అసత్యమని తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. పర్మిట్ రూమ్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుస్తున్నాయని పేర్కొంది.పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవనాన్ని నిరోధించేందుకు 2010లో పర్మిట్ రూమ్లను ప్రవేశపెట్టినట్లు గుర్తుచేసింది. ఇవి ఎం.అర్.పి ధరల వద్ద సేవలు అందించడమే కాకుండా, తక్కువ సమయంలో వినియోగం జరిగేలా చేస్తున్నాయని తెలిపింది.రిటైల్ షాపుల మూసివేత సమయాన్ని 10 గంటలకు కుదించాలన్న డిమాండ్ను అసోసియేషన్ తిరస్కరించింది. బార్లు అర్ధరాత్రి వరకూ పనిచేసే పరిస్థితుల్లో రిటైల్ సమయాన్ని తగ్గించడం అన్యాయమని అభిప్రాయపడింది.బార్లు చిన్న సైజ్ మద్యం అమ్మేందుకు అనుమతిచ్చిన నిర్ణయం రిటైలర్లపై ప్రభావం చూపుతుందని, 20% అమ్మకాల్లో తగ్గుదల వచ్చిందని వివరించింది. అన్ని అంశాలపై శాఖ న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం లో ప్రధాన కార్యదర్శి వి.రామచంద్ర రెడ్డి, కోశాధికారి సుభాష్ దుల్ తదితరులు పాల్గొన్నారు.

## 10న సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

### గోరెటి వెంకన్నకు ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతి బా పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 10 వతేదీన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అద్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు క్యాంప్‌కు హాజరు కావాలని కోరుతు చేపూరి శంకర్ శాసనమండలి సభ్యులు, కవి, రచయిత గోరెటి వెంకన్నను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఫోటోరైటప్ః8

## వనపల్లికి మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వనపల్లి శ్రీనివాస్‌రెడ్డికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపల్లిని శాలువాతో సత్కరించారు. జాతీయ వాది పార్టీ క్రియాశీలక కార్యకర్త అయిన వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత పటిష్టం అవుతుందని ఈ సందర్బంగా మొద్దు లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వనపల్లి నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా ముందుకఉ సాగుతామని లచ్చిరెడ్డి తెలిపారు.

## 'ఆపరేషన్ కగార్'ని నిలిపివేయాలి': సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆపరేషన్ కగార్‌ను -నిలిపివేయాలని కోరుతూ ఇందిరాపార్కు వద్దగల ధర్నా చౌక్‌లో సీపీఎంఎల్ న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో ప్రజాధర్నా నిర్వహించారు.ఆదివాసుల్ని రక్షించాలని వివిధ ప్రజాసంఘాల నేతలు కోరారు. మావోయిస్టులతో కేంద్రసర్కార్ శాంతి చర్చలను ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఆదివాసి జాతి హననాన్ని వెంటనే ఆపివేయాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని కోరారు. గిరిజనుల జీవించే హక్కులను కాపాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నేత జేవీ చలపతి రావు కోరారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సీపీఐ నాయకురాలు పశ్యపద్మ సభకు సంఘీభావం తెలిపారు. వామపక్ష నేతలు-కే.రమా, మట్టయ్య, రమేశ్‌రాజా, రాజేశ్,ప్రొ.కోదండరాం, విమలక్క, డా.సుధాకర్,ప్రొ.కాశిం, రాంకీ, కే.సజయ, కే.గోవర్ధన్, కవి విశ్వనాథుల పుష్పగిరి, డా.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'బీసీ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పే ధర్నా!' : ఎమ్మెల్సీ కవిత




## ధర్నా చౌక్‌లో తెలంగాణ జాగృతి 'పూలే విగ్రహ సాధన దీక్ష'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ,ఎమ్మెల్సీ కవిత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ఈ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవితతో పాటు ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్‌నేత ముఠాజయసింహ, మహిళాకార్యకర్తలు, తెలంగాణ జాగృతి నేతలు, బీఆర్‌ఎస్ నేతలు, వివిధ కాలేజీలు, యూనివర్సిటీల నుండి యువతీ యువకులు హాజరయ్యారు. అసెంబ్లీ ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో వివిధ కులసంఘాల నేతలు ప్రసంగించారు.భారతీయ సమాజంలో గొప్ప మహనీయుడు మహాత్మాజ్యోతిబా పూలే అని ప్రశ్నించేధైర్యాన్ని భారత ప్రజలకు ఇచ్చాడని ,పూలే స్ఫూర్తిప్రదాత ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఇంకా బీసీల రిజర్వేషన్ల గురించి మాట్లాడటం, ఎస్సీల గురించి ఇంకా మాట్లాడటం నేడు అనివార్యమవుతుందని ఈ సామాజిక వర్గాలు ఇంకా అణచివేతకు గురవుతున్నాయన్నారు.రాజస్థాన్‌లో ఓ కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష నేత శ్రీరాముని గుడి కి వెళ్తే మైలపడిందని అవమానించారని దినపత్రికల్లో వచ్చిన వార్త తనను బాధించిందన్నారు.ప్రజాస్వామ్యం, సమానత్వం ,స్వేచ్ఛ మాటలవరకే ఉన్నాయని అవి నిజమవడం లేదని కవిత ఆవేదన వ్యక్తం చేసారు. అందుకే ధర్నాలు, ఉద్యమాలు,పాటలు మరిన్ని జరగాలని ఆమె అన్నారు. బాన్సవాడ లో ఓ హోటల్లో ఇప్పటికీ రెండు కప్పుల విధానం ఉందని ,మహబూబ్‌నగర్‌లో ఓ గుడి లోపల దైవాన్ని బీసీలు, ఎస్సీలు దర్శించుకోవడం అపరాధంగా భావించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు.స్వేచ్ఛ, సోదరభావం పుస్తకాల్లో, పేపర్లలోనే ఉందని, ఇప్పటికీ అమలులో లేవని స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్ళుఅయినా నేటికి స్వేచ్ఛ ,సమానత్వం, సోదరభావం నిజం కావడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు.'నాడు అంబేద్కర్ కోసం అడిగాం,నేడు పూలే విగ్రహం కోసం అడుగుతున్నా'మన్నారు. భారతీయ జనతాపార్టీ డీఎన్‌ఏలో దళితుల పట్ల ప్రేమ లేదని అన్నారు. రాష్ట్రపతిని అయోధ్యరామాలయం ప్రారంభానికి ఆహ్వానించకపోవడం ఆవేదన కలిగించిందని కవిత పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం పరిఢవిల్లడం లేదని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మహిళలకు అన్నింట్లో అవకాశాలు రావాలని కోరారు. బీసీలకోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా పెట్టి బీసీలను మభ్యపెడుతుందని అన్నారు.కొత్త తరం నాయకత్వంలోకి, రాజకీయాల్లోకి వస్తుందని,వీరంతా రేపటి నేతలుగా చట్టసభల్లో అవకాశాలు పొందాలని ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు.పూలే విగ్రహ సాదన దీక్ష-బీసీ ఉద్యమాన్ని మలుపుతిప్పే ధర్నా అని ఆమె పేర్కొన్నారు.

# పెరుగుతున్న బీపీ, షుగర్ బాధితులు




హైదరాబాద్,మేజర్‌న్యూస్ : హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 పేరిట అపోలో హాస్పిటల్స్ ఐదవ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇందులో దేశ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి కొన్ని కీలకమైన అంశాలు వెల్లడయ్యాయి. లక్షణాల కోసం ఎదురుచూడకండి – నివారణ ఆరోగ్యాన్ని మీ ప్రాధాన్యతగా చేసుకోండి అనే మెసేజ్‌తో ఈ నివేదికను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఆరోగ్యాన్ని పరీక్షించి దీన్ని రూపొందించారు. ఈ నివేదిక ఒక నిశ్శబ్ద మహమ్మారి గురించి తెలియజేసింది. లక్షణాలు కనిపించకపోయినప్పటికీ లక్షల మంది గుర్తించని దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్నారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 26% మంది రక్తపోటు సమస్యతో, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది. అయినప్పటికీ వారికి ఎలాంటి లక్షణాలు కనిపించట్లేదు. 2019లో 10 లక్షల మంది ఆరోగ్య పరీక్షలు చేసుకోగా 2024లో 25 లక్షల మంది హెల్త్ టెస్టులు జరుపుకున్నారు. అంటే వీరి సంఖ్య ఐదేళ్లలో దాదాపు 150% వృద్ధి చెందిదన్నమాట. ఇది ప్రజల్లో నివారణ ఆరోగ్యం పట్ల అవగాహన, ఆసక్తి పెంచుతోందని తెలియజేస్తోంది. ఈ నివేదిక మూడు అత్యవసర ఆరోగ్య సవాళ్లపై దృష్టి సారించింది. కొవ్వు కాలేయ వ్యాధి, ఋతుస్రావం ఆగిన తర్వాత ఆరోగ్య క్షీణత, చిన్నారుల స్థూలకాయం రిపోర్ట్ అనే అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా అపోలో ఛైర్మన్ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాలను సృష్టించేందుకు భారత్ ముందుకు రావాలి. ప్రతి ఇల్లు ఆరోగ్య కేంద్రంగా మారాలి. నివారణ ఆరోగ్య సంరక్షణ ఇకపై భవిష్యత్ ఆకాంక్ష కాదు. ఈ నివేదిక మన బాధ్యతను తెలియజేస్తోంది. ఆరోగ్య ప్రాధాన్యతను తెలియజేసే అంశాలను విద్యార్థులకు బోధించాలి. ఆరోగ్యాన్ని కూడా కుటుంబ దినచర్యల్లో భాగం చేయాలి. అప్పుడే వ్యాధుల చికిత్స నుండి ఆరోగ్య సంరక్షణకు మారగలం, రాబోయే తరాలకు దృఢమైన, ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని అందించగలం అన్నారు. కాలేయ సమస్యలు.. ఎండీ సునీతా రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య పరీక్షలు జరిపిన వారిలో 66% మందికి కొవ్వు కాలేయం సమస్యలు ఉండగా.. వారిలో 85% మంది మద్యానికి దూరంగా ఉన్నారు అని తెలిపారు.

## ప్రజలను అబద్ధాలు మోసాలతో పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నాయకులతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని సూచించారు.. నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవు ఉన్నారని అన్నారు ... ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు.. కార్యకర్తలు నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాయిబాబా , మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, వాళ్ల హరీష్ రావు, కలిదిండి రోజా, రామకృష్ణ, గోపా శ్రీనివాస్, పి శ్రీకాంత్, కలీం , సిద్ధం శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్ముల ఆశయాలను పరిరక్షించుకోవాలి : కూన శ్రీనివాస్ గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మహాత్ముల ఆశయాలను పరిరక్షించుకోవాలని, అహింసా, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకోవడానికి, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకోవడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కార్యక్రమం మొదలుపెట్టారని కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం 125 డివిజన్ గాజులరామారంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ లో డివిజన్ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుతో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. బిజెపి పార్టీ గాంధీ వారసత్వాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పున్నరెడ్డి, బుచ్చి రెడ్డి డివిజన్ అధ్యక్షులు యండి లాయక్, అంజలి యాదవ్, సంజీవ రెడ్డి, రషీద్ భేగ్, లాల్ మహమ్మద్, మధు, ప్రసాద్, ఘఫర్, బలరాం, రహేన బేగం, లక్ష్మి, అజయ్, ఖాజా, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు ఏఐటీయూసీ ఘన సన్మానం

## మిత్రపక్షమైన, సిపిఐ ప్రజాపక్షం గానే నిలుస్తుంది : సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ తరపున నూతన ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యంను ఏఐటియుసి మంగళవారం ఘనంగా సన్మానించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమైన సిపిఐ ప్రజాపక్షమే అని, ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఎమ్మెల్సీ నెట్టికంటి సత్యం తెలిపారు. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పలువురు ఏఐటియుసి రాష్ట్ర సమితి నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. సిపిఐ పేద ప్రజల పక్షాన, కార్మికవర్గానికి నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించటంలో ముందు వరుసలో ఉంటామని చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికచేసి ఎమ్మెల్సీగా చేసినందుకు భారత కమ్యూనిస్టు పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు అధికారానికి వచ్చిన తర్వాత ప్రజలకు, మహిళలకు, కార్మికులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పాలన సాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటియుసి నాయకత్వం ఘనంగా సన్మానించినందుకు ఏఐటియుసి నాయకులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు, కార్మికుల సమస్యలను తీసుకెళ్ళి తప్పనిసరిగా పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన ఏఐటియుసి నాయకత్వానికి హామీ ఇచ్చారు.. ఈ సభకు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్, ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, కె.ఏసురత్నం, కార్యదర్శులు ఎస్.విలాస్. వై.ఓమయ్య, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు సంచలన తీర్పుతో మిఠాయిలు పంచుతూ నాయకుల సంబరాలు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దిల్సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసులో హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించింది. దోషులు తహసీన్ అక్తర్, భక్తల్, అజాబ్, అసుదుల్లా అక్తర్, రెహ్మాను గతంలో ఎన్ ఐ ఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం సరైనదేనని పేర్కొంది. 2013లో జరిగిన వరుస పేలుళ్ల ఘటనలో 18 మంది మరణించగా 131 మంది గాయపడిన సంగతి తెలిసిందే. హైకోర్టు సంచలన తీర్పు తో ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడంతో మంగళవారం దిల్సుఖ్ నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌస్, శివ, శ్రీనాథ్, చందు తదితరులు పాల్గొన్నారు.



# జెండా దిమ్మెకు రంగు వేయడాన్ని గర్వంగా భావిస్తున్నా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమా న్ని బిజెపి నేతలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ స్వయంగా తన చేతులతో మంగళవారం జండా దిమ్మెకు రంగు వేశారు. ఈ సందర్భంగా తనను మీడియా పలకరించగా ఆయన మాట్లాడారు.. దేశం కోసం , ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి అన్నారు. ఆ పార్టీని నమ్మిన తాను పార్టీ దిమ్మెకు రంగు వేయడాన్ని గర్వంగా భావిస్తున్నానని అన్నారు. బిజెపి ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి నాయకత్వంలో బిజెపి పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. పార్టీ పటిష్టంగా ఉన్న హిమాయత్ నగర్ డివిజన్ ను రామచంద్రరెడ్డి గెలుపుకు ముందు వరసలో నిలుపుతామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ప్రధాని అటల్ జి, ఉక్కుమనిషి ఉప ప్రధాని అద్వానీ అంటే తనకెంతో ఇష్టం అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో బిజెపి పార్టీ జిహెచ్ఎంసి లో పటిష్టంగా ఉందని అన్నారు. నిబద్ధత కలిగిన బిజెపి కార్యకర్తగా రాజ మహల్ బస్తీలో పార్టీ జెండాను కాపాడుకోవడం తన బాధ్యతగా చెప్పారు. ఎర్రటి ఎండలో చెమటలు కక్కుతున్న శరీరంతో జెండా కర్రకు, దిమ్మెకు రంగు వేస్తున్న నాయకుడు మల్లేష్ ను, పలువురు అభినందించారు. ప్రస్తుత రోజుల్లో ప్రజాభిమానం లేని నేతలు , కేవలం పెద్దల ఆశీస్సులతో పదవుల్లో కొనసాగుతున్నారని వారు అన్నారు.కానీ ఏ పదవి లేకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న మల్లేష్ అభినందనీయుడని ఆ ప్రాంతవాసులు ప్రశంసించారు. పార్టీకి నిబద్ధత కలిగిన సైనికుడిలా ఎన్నికలతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్య ఉండే మల్లేష్ అంటే రాజ మహల్ల బస్తీ వాసులకు ఎంతో అభిమానం అని పలువురు అన్నారు.

# అణగారిన వర్గాల కోసమే బాబు జగ్జీవన్ రామ్ జీవితం : డా. కొండా నాగేశ్వర్ రావు

- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జీవితంపై ఉపన్యాసం
- వర్సిటీలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు






హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి): డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో భారత్ మాజీ ఉపప్రధాన మంత్రి బాబుజగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జీవితం – అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన కృషి అనే అంశంపై ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, గౌరవం కోసం పోరాటానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు. సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి దోహదపడటమే కాకుండా దళిత సమాజ సాధికారత, అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనిక నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం భవిష్యత్ తరాలకు మార్గదర్శనంగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డా.కొండ నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సమాజంలోని అణగారిన వర్గాలకు, ముఖ్యంగా దళితులకు, గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. రాజకీయాలు, విద్య, సామాజిక సంస్కరణలు, ఆర్థిక సాధికారతలో ఆయన చేసిన కృషి భారతదేశంలోని అణగారిన వర్గాల పురోగతి కి మార్గాలను సృష్టించిందని వివరించారు. దళితులు, ఇతర అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే అనేక నిర్ణయాత్మక విధానాల ను చట్టపరంగా అందించి వాళ్ళ హక్కులు కాపాడారని తెలిపారు. అంకితభావంతో దళితుల హక్కుల కోసం పోరాడటమే కాకుండా సమకాలీన భారతదేశంలో ప్రతిధ్వనించే సామాజిక న్యాయం, వారసత్వాన్ని కూడా నిర్మించారని, దేశంలో అంటరానితంపై పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డా. అంబేద్కర్, మహాత్మా ఫులే సిద్దంతాలు ఆచరనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి వాళ్ళు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమం లో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్ర అధికారి ప్రొ.బి. శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇంచార్జ్ డా. బనోత్ ధర్మా, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. అంతకు ముందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అంబేద్కర్ వర్సిటీలో క్రీడా పోటీలను ప్రారంభించిన వీసి ప్రొ. చక్రపాణి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవల్లో భాగంగా డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ భోదనేతర ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో నిర్వహించనున్నసాంస్కృతిక, క్రీడా వేడుకలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటాచక్రపాణి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు . ఉద్యోగుల్లో మానసిక ప్రశాంతత, శారీరక ధారుడ్యం చాలా అవసరమని, దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే విశ్వవిద్యాలయ ప్రాంగణం లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రొ. చక్రపాణి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్. విజయ కృష్ణా రెడ్డి; అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి; క్రీడా కమిటీ చైర్మన్ ప్రొ.జి.దయాకర్, నాన్ టీచింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎండీ హబీబుద్దీన్; నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యుడు వెంకట పిచ్చయ్య, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, బోధన భోదనేతర సిబ్బంది, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాలనీలలో యుజీడీ, తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

## గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని వివిధ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజీడీ) పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె, కాలనీవాసులతో తరలి వెళ్లి సైనిక్ పురి జలమండలి జిఎం సునీల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ..మౌలాలి డివిజన్ పరిధిలోని పిబి సూర్యా నగర్, సంతోషిమానగర్, నెహ్రూనగర్, ఆఫీ సర్స్ కాలనీలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ఈ పనులకు శాంక్షన్ ఇవ్వడంలో ఎందుకు అంతరాయం జరుగుతుందని ఆమె ప్రశ్నించారు. ఈ పనులకు సంబంధించి ఇప్ప టికే తాను 2 సార్లు జలమండలి ఎండి అశోక్ ని కలిశానని చెప్పారు. వెంటనే స్పందించిన ఎండి, తగు చర్యలు తీసుకోవాలని జలమం డలి జిఎం సునీల్ ను ఆదేశించినా, నేటికీ ఆయా కాలనీలలో యుజీడీ పనులు ఒక్క డుగు ముందుకు పడలేదన్నారు. అదే విధంగా బృందావన్ కాలనీలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు ఝాన్సీ, రేఖ, సుజా త, శిరీష, రమణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జున దశనామీయం నృత్యరూపకం...!





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : 'అర్జున దశనామీయం' నృత్యరూపకాన్ని రవీంద్రభారతిలో మనోమరంగా ప్రదర్శించారు. ఈ రూపకాన్ని'ఆత్మకల్ప కూచిపూడి నృత్యాగ్రాం'సమర్పించింది. అర్జునుని 10పేర్లను వాటి విశిష్టతను వివరిస్తూ ఈ నృత్యరూపకం ఆద్యంతం సమ్మోహనప రిచింది.నృత్యగురువు డాక్టర్ జ్యోతిరెడ్డి ఈ రూపకాన్ని రూపొందించారు. ఆమె శిష్యబృందం ఈ రూపకాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించారు. గురు డా.వేదాంతం రామలింగశాస్త్రి ముఖ్యఅతిథిగా హాజరై కళాకారులను, గురువు జ్యోతిరెడ్డిని ప్రశంసించారు.

# చార్మినార్వద్ద "వాక్ ఫర్ ఏ హెల్తీ బిగినింగ్"కార్యక్రమాన్ని నిర్వహించిన కేర్ ఆసుపత్రి వర్గాలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాంపల్లిలోనిన కేర్ ఆసుపత్రివారు ప్రత్యేకంగా వార్ ఫర్ ఏ హెల్తీ బిగినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ డి.జి.పి. అన్వర్ ఉల్ హుదా,నగర మాజీ డి.సి.పి. కె.బాబూరావు, స్థానిక కార్పొరేటర్ సయ్యద్ సుహైల్ ఖాద్రీ,ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. సమీ,సీనియర్ కార్డియాలజిస్ట్ డా. అమన్ సల్వాన్,మెడికల్ సూపరింటెండెంట్ డా. ఆనంద్,ఆనస్తీషియా నిపుణుడు డా. ఇర్ఫాన్, సేల్స్ అడ్ మార్కెటింగ్ హెడ్ కిరణ్కుమార్లు పాల్గొన్నారు. ఈ వాక్లో స్థానికవాసులు,డాక్టర్లు, స్థానిక నాయకలుకల్సి ఆరోగ్యంపై అవగాహన కల్పించారని,ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని ఏలా కాపాడుకోవాలో ఆరోగ్యంగా ఉండేందుకు ఏం చేయాలో తెలియజేయడమే తమ ముఖ్య లక్ష్యమన్నారు. సమాజం కోసం కల్సి పనిచేయడమే నిజమైన శక్తిఅని, చిన్న చిన్న మంచి పనులు మనకు పెద్ద ప్రయోజనంను కలిగిస్తాయన్నారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ తమ కొత్త సభ్యత్వ కార్డు "సంగం"ను ప్రారంభించారు. ఈ కార్డ్ ద్వారా సభ్యులకు ప్రాధాన్యత సహాయం,అత్యవసర సేవలు, 5కిలో మీటర్ల పరధిలో ఉచిత అంబులెన్స్ సేవ,ప్రత్యేక డిస్కౌంట్లు,24/7 సహాయ కేంద్రంద్వారా తగిన సహాయం లభిస్తుందని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. సమీ తెలిపారు.

# స్నేహితుడి కుమార్తె చదువులకు చెక్కును అందజేసిన టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా. ఎస్.ముజీబ్హుస్సేనీ తన స్నేహితుడైన రఘు ఆకాల మరణంతో మెమోరియల్ ట్రస్ట్ తరపున రఘు కుమార్తె దివ్య చదువుల బాధ్యతలను స్వీకరించారు. అందులో భాగంగా సోమవారం తన కార్యాలయంలో రఘు కుమార్తె దివ్యకు ప్రత్యేకంగా రూ.28,000ల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో దివ్యకు కావల్సిన అన్ని సౌకర్యాలను తమ ట్రస్ట్ద్వారా అందజేస్తామని చైర్మన్ తెలిపారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం 5వ రోజు పాదయాత్ర



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాదయాత్ర 5వ రోజుకు చేరుకుంది. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17వ, 18వ డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్



కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, చౌదరి, జగదీష్ యాదవ్, కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జగన్ యాదవ్, అంజి బాబు, కృష్ణ గొల్ల, రమణి, హరీష్, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వెంకటేష్ పటేల్, రాజి రెడ్డి, రాజేందర్, జిత్తు, ఏలూరి సత్య (నాని), పంగా శ్రీనివాసరావు, ఫణి, సత్య ప్రసాద్, ప్రసాద్, శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, రాములు నాయక్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), సురేష్ రెడ్డి, శరత్, మధుసూదన్ రెడ్డి, వీర బాబు, హరియా నాయక్, సాయి, ప్రేమ్, కోటేశ్వరి, నాగిన, సాయి రాజ్, నవ్య, మౌలేశ్వరరావు, నారాయణ రెడ్డి, మురళి, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, లక్ష్మణ్, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, కరుణ, రమ, వరలక్ష్మి, సరిత రెడ్డి, రాణి, మొహమ్మద్, రఘు, హరి బాబు, నర్సింగ్ రావు, క్రాంతి, దినేష్, శివ నాగరాజు యాదవ్, రామానాయుడు, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో డాగీ విల్లెని ప్రారంభించిన చంద్రబోస్


## పెట్స్ అందించే ప్రేమ అమూల్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్ శునకం మనిషికి అత్యంత ఆత్మీయ నేస్తమని నిస్వార్థంగా మనల్ని ప్రేమించే వాటిని తిరిగి ప్రేమించడం బాగోగులు చూడడం మన బాధ్యత టాలీవుడ్ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ అన్నారు. నగరంలోని బంజారా హిల్స్ రోడ్ నంబర్ 11లో ఏర్పాటు చేసిన కొత్త, అత్యాధునిక డాగీ విల్లే ని వ్యవస్థాపకురాలు అమృత వర్షిణి నల్ల తో కలిసి అయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ ఇక్కడి డాగీ విల్లే లో ముఖ్యంగా శు నకాలను ఎక్కడా బంధించి ఉంచకుండా స్వేచ్ఛగా విహరించే వాతావరణం కల్పించడ%శీ% బాగుందన్నారు. శునకం పరిమాణం, వయస్సు స్వభావాన్ని బట్టి వాటికి వేర్వేరు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ సెంటర్ ను చూసి తనలో కలిగిన భావోద్వేగాలని అయన అప్పటికప్పుడు ఓ పాట రూపంలో ఆకట్టుకునేలా పాడి వినిపించారు. డాగీ విల్లే వ్యవస్థాపకురాలు అమృత వర్షిణి నల్ల మీడియాతో మాట్లాడుతూ, డాగీ విల్లేలో కేజ్-ఫ్రీ బోర్డింగ్, డేకేర్, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, స్పా, బిహేవియర్ థెరపీ, డాగ్ బోర్డింగ్,




గ్రూమింగ్, డాగ్ వాకర్, స్పా వంటి అనేక రకాల సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా రూపొందించబడిన వాతావరణంలో శునకాల బాగోగులు చూసుకోవడం మాత్రమే కాకుండా వాటికి శిక్షణ ఇవ్వడానికి సంరక్షించడానికి తాము పూర్తి అంకితభావంతో దీనిని ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఆడియోలో అధునాతన పరిజ్ఞానం : ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ప్రఖ్యాత ఆడియో టెక్నాలజీ మార్గదర్శకుడు, బ్రాండెన్ బర్గ్ ల్యాబ్స్ జీఎంబీహెచ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి, జర్మనీలోని ఇల్మెనావ్ టెక్నికల్ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ కార్ల్ హీన్జ బ్రాండెన్ బర్గ్, 'ఆడియో, అకౌస్టిక్స్కు సిగ్నల్ ప్రాసెసింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆడియో రంగంలో చోటుచేసుకుంటున్న అధునాతన పరిజ్ఞానంపై లోతైన అవగాహన కల్పించారు. హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) మంగళవారం సిగ్నల్ ప్రాసెసింగ్, అంతర్జాతీయ కెరీర్ అభివృద్ధి రంగాల విశిష్ట వక్తలతో నిపుణుల ఉపన్యాసాల శ్రేణిని నిర్వహించింది. ఆడియో కోడింగ్ పరిణామం, శ్రవణ అవగాహనలో పురోగతి, మ్యూజిక్ ఇన్ఫర్మేషన్ రిట్రీవల్ (ఎంఐఆర్), స్పేషియల్ ఆడియో,హెడ్ ఫోన్ ఆధారిత లిజనింగ్ టెక్నాలజీ ల వంటి ఉద్భవిస్తున్న ధోరణులను ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్ వివరించారు. ఎంపీ3 ఫార్మాట్ కీలక ఆవిష్కర్తలలో ఒకరిగా పేరొందిన ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్, ఓకియానోస్ ప్రో, పార్టీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై లోతైన అవగాహన కల్పించారు. లీనమయ్యే ఆడియో అనుభవాల భవిష్యత్తు పథం గురించి విహంగ వీక్షణం చేశారు. రూమ్ అకౌస్టిక్స్ ఇంటిగ్రేషన్, రెండరింగ్ టెక్నిక్ పురోగతి, వాటిని వ్యక్తిగతీకరించడం గురించి చెప్పారు. 2026 నాటికి క్యూ4లో ప్రారంభించే అవకాశం ఉన్న బిల్ట్-ఇన్ హెడ్-ట్రాకింగ్ సెన్సార్ లతో కూడిన కొత్త హెడ్ ఫోన్ ఉత్పత్తి కోసం ప్రణాళికలను కూడా ఆయన వెల్లడించారు.

ఆయనతో పాటు న్యూఢిల్లీలోని సెరాఫిమ్ కమ్యూనికేషన్స్ ఎల్ఎల్పీ వ్యవస్థాపకురాలు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సునందరావు-ఎర్డెమ్, 'జర్మనీలో వృత్తిపరమైన అవకాశాలు' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువ ఇంజనీర్లకు ప్రపంచ కెరీర్ అవకాశాలను, ముఖ్యంగా జర్మన్ ఆవిష్కరణ, సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో అన్వేషించడానికి మార్గాల ను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ చర్చలు ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిశాయి. అతిథులిద్దరూ విద్యార్థుల ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. తొలుత, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల





ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, అతిథులను సత్కరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈఈసీఈ ప్రొఫెసర్ టి.త్రినాథరావు వందన సమర్పణ చేశారు. అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడంతో పాటు సాంకేతిక,వృత్తిపర మైన వృద్ధిలో అత్యాధునిక పరిణామాలకు విద్యార్థులకు తెలియజేయడం ద్వారా ఈఈసీఈ విభాగం విద్యా నైపుణ్యానికి తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

# బైరి ప్రశాంత్ గౌడ్ అధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ అధ్వర్యంలో 2,3,6 వ వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మ శాకీర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేణుకా రెడ్డి, కొంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవి శివాజీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం, ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, అదిరెడ్డి మోహన్ రెడ్డి, దప్పు నరేందర్, చందర్ నాయక్, ఎర్రోల్ల కృష్ణ,పూర్ణచందర్ రావు, అదిరెడ్డి నిశాంత్ రెడ్డి, లోకేశ్, షేక్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ 1800 గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ప్రజా అవసరాలకు వినియోగించాలని పార్కు వద్ద నిరసన చేయడమే కాకుండా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందు సర్వే నెంబరు 181,183 సాయి లక్ష్మి లేఔట్ లో ఓపెన్ ల్యాండ్ ని 2002బి2003 నుంచి గ్రామపంచాయతీ నిధుల నుంచి 6.30 లక్షలు కేటాయించి పార్కుగా అభివృద్ధి చేసారు. 1995 సంవత్సరంలో తప్పుడు డాక్యుమెంటల్ సృష్టించుకుని, కోర్ట్ ఆర్డర్ అంటూ హెచ్ఎండిఏ అనుమతులు పొందడంపై గతంలో ఫిర్యాదు చేసిన అనుమతులు రద్దు చేయకపోవడమే కాకుండా, ఇటీవల కాలంలో మళ్లీ పార్కు స్థలంలో నిర్మాణానికి ప్రయత్నం చేయడం, దానికి హెచ్ఎండిఏ వత్తాసు పలుకుతోందని అన్నారు. గత 5 సంవత్సరాల నుంచి కొందరు వ్యక్తులు పార్క్ స్థలంపై వారి పేరు డాక్యుమెంట్లు సృష్టించుకుని, భవన నిర్మాణం అనుమతి హందా అప్లై చేసుకున్నారు. దాదాపు 1800 గజాల పార్కుస్థలం ఈరోజు ప్రజలకు చెందాల్సిన స్థలం, ప్రైవేటు వ్యక్తులు భవన నిర్మాణ కోసమై అప్లై చేసుకోవడమే కాకుండా ఆ స్థలాన్ని గత 5 సంవత్సరాలు వారి ఆధీనంలోకి తీసుకొని, ఎవ్వరని రానివ్వడం లేదు. ప్రజలకు సంబంధించిన ఓపెన్ ల్యాండ్, పార్కు స్థలం ప్రజలకు చేరే విధంగా అనుమతులు రద్దు చేసి, పూర్తి దర్యాప్తు చేసి ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, వెంకటేష్, పిబి శ్రీనివాస్, ఎల్ల స్వామి, ముఖేష్, రెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ నిజాంపేట్ చౌరస్తాలో మంగళవారం ముత్తుటి ఫైనాన్స్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చాలివేంద్రాలు ఎంతగానో ఉపయో గపడు తాయని ముత్తుటి ఫైనాన్స్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎంఎఫ్ ఎం. రాజేకుమార్, ఏఎస్ఎమ్ ఎం. నాగేశ్వర్, బిబిఎమ్ ఏ.రాఘవేందర్, క్లస్టర్ హెడ్ మదన్ గోపాల్, జిఎఫ్హెచ్ఎల్ సతీష్ కుమార్, బిడీఈ హెడ్ హరి, బిఎమ్ బాల కొండల్ రెడ్డి, బిసిఎం కె.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవం



## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల మసీద్బండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వారి బృందం కార్పొరేటర్ గారిని శాలువా కప్పి షీల్డ్ బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తన డివిజన్ లోగల సురభి కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి అండ్ శ్రీ రాగం సుజాత నాగేందర్ యాదవ్ గార్ల సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన చదువులు చదవడానికి దోహదపడుతున్నారని చదువు పట్ల తమకున్న అపారమైన ప్రేమ, గౌరవమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య, సదానంద యాదవ్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి, జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, దర్గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు, శేర్లింగంపల్లి కాంప్లెక్స్ ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, కొండాపూర్ పాఠశాల మాజీ హెడ్మాస్టర్ పల్లె అనంతరెడ్డి, యూసుఫ్, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగారెడ్డి, కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్రంల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతో పాటు నైపుణ్య శిక్షణ అందించడానికి చర్యలు తీసుకుంటోందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వరంగ సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న మోతిగల్లీ, సీతాఫల్ మండి శిక్షణ కేంద్రాలను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు తో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను, శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు గురించి, వారికి ఏ విధంగా శిక్షణ అందిస్తున్న తీరు, అనంతరం వారికి జాబ్ మేళ ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పనా తదితర అంశాలను ఎండీ వేణుగోపాల్ రావు వివరించారు. రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రెండురోజుల క్రింద తన శాసనసభ నియోజకవర్గంలో సెట్విన్ సహకారంతో జాబ్ మేళ నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు సెట్విన్ ఒక ఆశాదీపంగా వెలుగునివ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు ప్రభుత్వం తరవున ఎటువంటి సహకారం ఆవాసమున్నా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ట్రైనింగ్ ఇంచార్జి ఎం.నవీన్ కుమార్, మోతిగల్లీ, సీతాఫల్ మండి కేంద్రాల ఇంఛార్జ్ లు వెంకటేశ్వర్లు, అనిత, కేంద్రాల ఫ్యాకల్టీలు తదితరులు పాల్గొన్నారు.

# పాజిటివ్ ఫెర్టిలిటీ గైనకాలజి ఆసుపత్రిని ప్రారంభించిన, ఎంపీ ఈటల రాజేందర్



సిటీ బ్యూరో (మేజర్ న్యూస్): మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కొంపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ,పాజిటివ్ ఫెర్టిలిటీ గైనకాలజి ఆసుపత్రిని ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ డా.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్, అసెంబ్లీ కన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి బీజేపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మాధురి, మధు,మహేందర్ సాగర్, సూర్య ప్రకాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జీవనది పురస్కారాలు ప్రదానం..!



ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్న్యూస్ : జీవనది ఫౌండేషన్ ఇంటి లక్ష్మి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాలను వివిధ ఎన్జీవో సంఘాలకు, సమాజసేవకులకు ప్రదానం చేసారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్పర్సన్ డా.వెన్నెల గద్దర్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళాచైతన్యం వెల్లువిరియాలను ఓ గీతాన్ని ఆలపించారు. కాంగ్రెస ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు, మమిలాసాధికారత లక్ష్యాలను ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎన్జీవో సంఘాలకు ఆమె సూచించారు. కాంగ్రెస్నేత లక్ష్మణ్ జీవనది ఫౌండేషన్కు రూ.20వేలు ఆర్తిక సహాయాన్ని చె క్ రూపంలో అందించారు. పాతబస్తీ సమాజసేవకుడు రాజా భాయ్ మాట్లాడుతూ ఆపదల్లో ఉన్నవారికి తనదైన సహకారాన్ని అందివ్వడానికి, సమాజసేవకు తాను ముందున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రీబాయి పూలే మహిళాసంగం వ్యవస్థాపకులు బెల్లం మాధవి, వాణి(ఆకాశవాణి), గిడుగు కాంతి కృష్ణ, విశాల శ్రావణ్ రెడ్డి, శాంతిప్రియ, మంజుల , అనురాధాగౌడ్, పాల్గొన్నారు. పలు నదులు పేరిట పురస్కారాలను ఎన్జీవో మహిళానేతలకు ఈ సందర్భంగా ప్రదానం చేసారు. .

# ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశానికి హాజరైన కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. మంగళవారం ప్రారంభమైన ఈ సమావేశాలకు కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు.ఈ విషయమైన నీలిమ మాట్లాడుతూ నేడు కూడా జరగనున్న ఈ సమావేశాల్లో పార్టీ పాలిత ముఖ్యమంత్రులు,ముఖ్య నాయకులు హాజరయ్యారని చెప్పారు.పార్టీ బలోపేతం, వ్యూహాలు,భవిష్యత్ కార్యాచరణ గురించి సమావేశాల్లో చర్చ జరుగుతుందని వెల్లడించారు.

# కాంగ్రెస్‌లోకి చేరికలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నాంచారమ్మ బస్తీకి చెందిన 50 మంది టిఆర్ఎస్ నేతలు జగన్నాథం గంగయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీలో గోర్ బోలి భాషకు గుర్తింపు కోసం తీర్మానం చేయడం అభినందనీయం

### ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లావుడ్య




సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిన తీర్మానం గోర్ బోలి భాషకు రాజ్యాంగ గుర్తింపునకు దారితీసేలా కొత్త దశ ప్రారంభించింది. గత కొన్ని దశాబ్దాలుగా బంజారా పెద్దలు చేస్తున్న భాషా గుర్తింపు ఉద్యమానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన స్పందన, ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన చొరవ అభినందనీయమైందనీ గోర్ జీవన్ పరిరక్షణ సమితి మేనేజింగ్ ట్రస్టీ ఎస్. కే. రామచంద్ర నాయక్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ట్రస్టీ సభ్యులు డాక్టర్ డి.టి. నాయక్, రాములు నాయక్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు 12 కోట్ల బంజారాల ఆకాంక్షలకు ఊపిరి పలికిన సందర్భమిదన్నారు. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు రాష్ట్ర ప్రజల తరవున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రముఖ బంజారా హక్కుల నేత శ్రీ ఎస్.కె. రామచంద్ర నాయక్ హర్షం వ్యక్తం చేశారు.భాషా పరిరక్షణ కోసం ఏర్పడిన గోర్ జీవన్ పరిరక్షణ సమితి ద్వారా, రాష్ట్రపతి దాకా పలు అభ్యర్థనలు సమర్పించిన రామచంద్ర నాయక్ గత సంవత్సరం అక్టోబర్ 17న రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ వర్మను కలిసి ఈ తీర్మానం కోసం సిఫార్సు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఇన్కం ట్యాక్స్ కమిషనర్ శ్రీ జీవన్ లాల్ లావుడ్యా మాట్లాడుతూ, భాషా పరిరక్షణ కోసం చేస్తున్న రామచంద్ర నాయక్ అహర్నిశల కృషిని కొనియాడారు. ఇప్పటికే అయిదు రాష్ట్రాల గవర్నర్లను కలిసి గోర్ బోలి భాషకు గుర్తింపు కోసం విజ్ఞప్తులు చేశారని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి తీర్మానం చేయాలని కోరతామని వెల్లడించారు. అలాగే, త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బంజారాల తరవున కృతజ్ఞతలు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, గోర్ బోలి భాషను గుర్తించాలనే చారిత్రాత్మక అవసరం మరింత కీలకమైందని, ఇది బంజారా జాతి ఉనికికి, వారసత్వ పరిరక్షణకు ప్రాణవాయువు అంటూ అభిప్రాయపడ్డారు. చిన్న సమూహాలకు చెందిన కొంకణి, మైథిలి, సైథాలి భాషలకు గుర్తింపు ఇచ్చిన కేంద్రం, గోర్ బోలిని కూడా గుర్తించి 8వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జాటోత్ హరికిషన్, అమర్ సింగ్, డా. బానోత్ నెహ్రూ నాయక్, లలితాబాయి, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కళ్యాణ మహెూత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### చైర్మన్ సజ్జన్ యోగేందర్‌నాథ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఉస్మాన్‌గంజ్ శంకర్‌బాగ్ కలాన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ తుల్జా భవాని ఆలయంలో, ఆలయ కమిటీ తరపున నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు అన్ని విధాలుగా సహకరించిన ముఖ్య అతిథులకు,దాతలకు,భక్తులకు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆలయ ట్రస్ట్ బోర్డు తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సజ్జన్ యోగేందర్‌నాథ్ తెలిపారు. ప్రతి ఏటా ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ తరపున గత చాలా ఏళ్లుగా నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని,ఈసారికూడ అత్యంత వైభవంగా నిర్వహించామని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ సజ్జన్ యోగేందర్‌నాథ్,పాలకవర్గం ప్రతినిధులు భక్త సునీల్‌కుమార్, సి. హరీష్‌కుమార్, శేగి శ్రీనివాస్,అఖిలేష్ వ్యాస్,లింగం బంతి హరికృష్ణ,ఎం. వినోద్,ఎక్స్ ఆఫిషియో మెంబర్,సీనియర్ అర్చకులు రత్ననేష్‌ల తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సజ్జన్ యోగేందర్‌నాథ్ ఆయన చెప్పారు.

## న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులను ఖండించిన న్యాయవాది నాగేంద్ర



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నాంపల్లి కోర్టు న్యాయవాది పైన జరిగినటువంటి దాడిని ఖండిస్తూ నేడు కూకట్పల్లి న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది నాగేంద్ర మాట్లాడుతూ రోజు రోజుకి న్యాయవాదుల పైన దాడులు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. హైకోర్టు బార్ అసోసియేషన్ హైకోర్టు న్యాయవాదులందరూ పెద్దన్న పాత్ర పోషించాలని అన్నారు. ఇతర బార్ అసోసియేషన్, న్యాయవాదుల ఫెడరేషన్ అందరూ ముందుకు వచ్చి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాల్సిందిగా లేనిపక్షంలో న్యాయవాదులు అందరూ కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. న్యాయవాదుల యొక్క హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## కొండపి శ్రీవెంకటగణేష్‌బాబుకు 'విపంచి' పురస్కారం ప్రదానం



సమాజసేవకుడు కొండపి శ్రీవెంకట గణేష్ బాబుకు శ్రీవిశ్వావసునామ ఉగాది పురస్కారాన్ని రవీంద్రభారతిలో ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకను విపంచి ఫౌండేషన్ అనుముల శ్రీనివాస్(సంస్త వ్యవస్థాపకులు) నిర్వహించారు. డా.ఏనుగు నర్సింహారెడ్డి (స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్), నామోజు బాలాచారి(తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి) , అబినయ శ్రీనివాస సినీగీత రచయిత, శ్రీనివాసాచారి, అందోజు నాగభూషణం డా.ఆనంద్, తంగెళ్లపల్లి కనకాచారి(కామన్ డయాస్), మోతుకూరి శ్రీనివాస కవి, కూరెళ్ళ నరసింమాచారి అతితులుగా హాజరై గణేష్ బాబును అభినందించారు. విశ్వకర్మ సమాజానికి ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించారు. పలు గ్రంథాల ప్రచురణకు గణేష్‌బాబు సహకరిస్తున్నారునిర్వాహకులకు గణేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు బాద్యత పెంచిందన్నారు. ః **ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# ఇంటి ముందు ఇసుక పడితే చాలు

- కలెక్షన్ వేట... బిల్డర్‌లకు బెదిరింపులు
- 'కపట నాయక'...! నీ బండారం బయట పెడతాం... ఇకనైనా నీ పద్ధతి మార్చుకో..!
- ఎమ్మెల్యే 'మర్రి' ని విమర్శించే స్థాయి నీకు లేదు
- మక్కికి మక్కీ కాపీ నీదే...ప్రతిపాదనలపై నీకు అవగాహనేది...?
- ఆరోపణలను ఖండించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి 'కపట నాయక'...! ఇకనైనా నీ పద్ధతి మార్చు కో...ఈ ఆఖరి 7,8 నెలలో అయినా నీ కపట బుద్ధిని, బలవంతపు కలెక్షన్స్ వసూళ్లకు చెక్ పెట్టు.., మల్కాజిగిరి డివిజన్ అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్ సూచించారు. మంగళవా రం మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి డివిజన్ లో ఏ ఇంటి ముందైనా ఇసుక పడితే చాలు...వెంటనే కలెక్షన్స్ వేట.., వెంటనే నువ్వు అక్కడ వాలి పోయి, వేరే వాళ్ళ ఫోన్ లతో ఇళ్ల యజమానులను, బిల్డర్ లను బెదిరించి, ఎక్కడెక్కడ, ఎవరెవ రి వద్ద, ఎంతెంత వసూలు చేశావో..ఆ రికార్డ్ కలెక్షన్స్ సమాచారం అంతా ఆధారాలతో సహా, తమ వద్ద ఉందని, సమయం వచ్చిన ప్పుడు నీ గుట్టు విప్పుతామన్నారు. సోషల్ మీడియా మాటున, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపైన, బీఆర్ఎస్ నాయకుల పైన పదే పదే నువ్వు చేస్తున్న దుష్ప్రచారం, శ్రీరంగనీతులు మానుకోవాలని, ఇకనైనా నీ పద్ధతి మార్చు కోవాలని ఆయన సూచించారు. ఈ నాలుగు న్నర ఏళ్ళల్లో ఈ కపట నాయకుడు మల్కా జిగిరి డివిజన్ లో ఏ చిన్న పని కూడా చేయ లేదని జగధీష్ గౌడ్ విమర్శించారు. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని, అవాస్తవాలు ప్రచారం చేస్తూ కాలం గడువుకునే ఈ కపట నాయకుడిని మల్కాజిగిరి ప్రజలు ఛీత్కరిం చుకుంటున్నారని తెలిపారు.ఆయన మాటల ను ఇక మల్కాజిగిరి డివిజన్ ప్రజలు నమ్మే పరిస్థితి లేనే లేదన్నారు. **మా...ఎమ్మెల్యేపై విమర్శలా...?** మల్కాజిగిరి నియోజకవర్గం అభివృాఎద్ధికి అవిరళ కృాఎషి చేస్తున్న మా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని మరో మారు ఆయనపై విమర్శలు చేస్తే సహించేది లేదని జగధీష్ గౌడ్ స్పష్టం చేశారు. కపట నాయకుడు, మల్కాజిగిరి అభివృాఎద్ధి పనులపై, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజక వర్గం అభివృాఎద్ధి పనుల విషయమై ఈ 15 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర మంత్రులను అనేక పర్యాయాలు కలిసి ప్రతిపాదనలు అందచేశారని చెప్పారు.అలాగే జీహెచ్ఎంసీ కమిషనర్ ను, ఎమ్మెల్యే 7 సార్లు కలిసి అభివృాఎద్ధి పనుల ప్రతిపాదనలు అందజేశారని చెప్పారు. మల్కాజిగిరి నియోజక వర్గానికి సంబంధించి రూ 25 కోట్లు మేర అభివృాఎద్ధి పను లకు ప్రతిపాదనలు అందజే యడం జరిగిందన్నారు. అంతే తప్ప, శ్రవణ్ ఆరోపణలలో ఏ మాత్రం నిజం లేదన్నారు. శ్రవణ్ పంపిన ప్రతిపాదనలనే మక్కికి మక్కీ కాపీ కొట్టి ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపించ లేదని, అంతకు ముందే పలు మార్లు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి , జీహెచ్ ఎంసీ అధికారులకు అందజేశారని వివరించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మరో మారు ఎమ్మెల్యే కలిసి రూ 29 కోట్లు అభివృాఎద్ధి పనులకు ప్రతిపాదనలు చేశారని చెప్పారు. తదుపరి జీహెచ్ఎంసీ కమిషనర్ సూచన మేరకు, మళ్ళీ మరో మారు ఎమ్మెల్యే, ఆయనను కలిసి మల్కాజిగిరికి రూ 9 కోట్లు, అల్వాల్ కు రూ 13 కోట్లు అభివృాఎద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. ప్రియారటి ప్రకారం రూ 10 కోట్లు కేటాయిస్తా మని జీహెచ్ఎంసీ కమిషనర్ స్పష్టం చేయడంతో, మళ్ళీ మరో మారు ఎమ్మెల్యే ఈ నెల 5 న మరి కొన్ని ప్రతిపాదనలు అందచేయడం జరిగిందన్నారు. తను పంపిన ప్రతిపాదనలే కాపీ కొట్టి పంపారని మల్కాజిగిరి కపట నాయకుడు ఆరోపణలు చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఈ విధంగా తప్పుడు సమాచారంతో శ్రవణ్ , అటు మీడియా వారిని , ఇటు మల్కాజిగిరి ప్రజలను తప్పు దోవ పట్టించారని, తెలివైన మల్కాజిగిరి ప్రజలు ఆయన మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. **అధికారులు..'ప్రొటోకాల్' పాటించరా...?** మల్కాజిగిరి డివిజన్ లో అభివృాఎద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కు సమాచారం ఎందుకు ఇవ్వరని, ప్రొటోకాల్ పాటించరా అని జగధీష్ గౌడ్ ప్రశ్నించారు. మల్కాజిగిరిడివిజన్ లో చేపడుతున్న అభివృాఎద్ధి పనుల కు ఎమ్మెల్యేను ఆహ్వానించరా..? అధికారులు, నియోజకవర్గం ఎమ్మెల్యే కు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని, కార్పొరేటర్ చేత కొబ్బరి కాయలు కొట్టిస్తు న్నారని, ఇదేమి పద్ధతి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మల్కాజిగిరి డివిజ న్ అభివృాఎద్ధి పై కార్పొరేటర్ శ్రవణ్ దృాఎష్టి సారించాలని ఆయన సూచించారు. **హైడ్రా...హై డ్రామా మానుకో శ్రవణ్ ..జగధీష్ గౌడ్ ..** హైడ్రా...విషయంలో కపట నాయకుడు శ్రవణ్ ఇకనైనా తన 'హై డ్రామా' మానుకోవాలని జగధీష్ గౌడ్ హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా తీసుకుని రావడం తో మల్కాజిగిరిలోని పేద, మధ్య తరగతి ప్రజల్లో తీవ్ర ఆందోళన మొదలైందన్నారు. దీనికి ఆ కపట నాయకుడు మద్దతు తెలప డం ఏమిటి..? అని ప్రశ్నించారు. ఒక వైపు మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఎంపీ ఈటల రాజేందర్ లు, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు హైడ్రా బాధితులకు అండగా నిలుస్తూ, వారి పక్షాన నిలిచి బాధితులకు న్యాయం చేయా లని పోరాడుతుంటే, ఈ కపట నాయకుడు వెళ్ళి, హైడ్రా అధికారులకు మద్దతు తెలుపు తున్నాడని విమర్శించారు. మల్కాజిగిరిలో రెండు దశాబ్దాల కాలంగా బోనాలు, వినాయ క చవితి, దసరా ఉత్సవాలు మా కుటుంబం ఆధ్వర్యంలో లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి ఎంతో ఘనంగా మేము నిర్వహిస్తుంటా మని, దీనిపై కూడా విమర్శలు చేస్తావా...? అసలు నువ్వు 'హిందువే'నా అని జగధీష్ గౌడ్ సూటిగా ప్రశ్నించారు. మల్కాజిగిరిలో నువ్వు ఏనాడైనా నీ స్వంత డబ్బు ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టి హిందువుల పండు గలు ఘనంగా నిర్వహించావా..? అని ఆయన ప్రశ్నించారు. శ్రవణ్ నీ వ్యవహారం, నీ పద్ధతి చూసి మల్కాజిగిరి ప్రజలు ఈసడిం చుకుంటున్నారని, కాలనీలలో ప్రజలు నవ్వు కుంటున్నారని ఇది గ్రహించి, ఇకనైనా మంచిగా ఉండు.. మల్కాజిగిరి అభివృాఎద్ధికి ఏమైనా నీ వంతు కృాఎషి చెయ్యి...ప్రజలు హర్షిస్తారు...అని మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్ సూచించారు

# టీబీ గుర్తింపులో ఏఐ విప్లవం: కిమ్స్ ఆస్పత్రి అతిపెద్ద పరిశోధన



- 16,675 మందికి సంబంధించిన చెస్ట్ ఎక్స్-రేల విశ్లేషణ,
- టీబీ ఉన్నట్లు గుర్తించడంలో 88.7% కచ్చితత్వం,
- క్షయ వ్యాధి లేదని చెప్పడంలో 97% కచ్చితత్వం,

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: చెస్ట్ ఎక్స్-రేలను ఉపయోగించి క్షయ వ్యాధి (టీబీ)ని గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి కిమ్స్ ఆస్పత్రి అతిపెద్ద పరిశోధన చేసిందని తెలిపారు కిమ్స్ హాస్పిటల్స్ పల్మోనాలజీ విభాగాధిపతి డాక్టర్ లతా శర్మ. ఎక్కడా మానవ ప్రమేయం లేకుండా, క్యూఎక్స్‌ఆర్ అనే అత్యాధునిక ఏఐ టూల్‌ను ఉపయోగించి మొత్తం 16,675 మంది పేషెంట్ల చెస్ట్ ఎక్స్-రేలను విశ్లేషించారు. ఇందులో ప్రధానం గా రెండు అంశాలపై దృష్టిపెట్టారు. ముందుగా ఏఐ ద్వారా టీబీని గుర్తించడం, ఆ తర్వాత రేడియాలజిస్టులు దాన్ని నిర్ధారించడం. టీబీ కేసులను గుర్తించడంలో ఏఐ టెక్నాలజీ అత్యంత సమర్థమైనదని దీనిద్వారా తెలిసింది. మొత్తం గుర్తించిన కేసుల్లో 88.7% కచ్చితమైనవిగా తేలింది. దీంతో వ్యాధిని త్వరగా గుర్తించడంలో ఏఐ కీలకపాత్ర పోషిస్తుందని నిర్ధారణ అయ్యింది. దానికితోడు..ఇందులో టీబీ లేదని నిర్ధారించడం లో 97% కచ్చితత్వాన్ని ఏఐ సాధించింది. ఏఐ టూల్ స్పెసిఫిసిటీ 69.1%గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ప్రమాణాలను ఇది అందుకుంటోంది. ఇందులో మరో కీలకమైన అంశం ఏమిటంటే.. ఏఐ గుర్తించిన కేసులన్నింటినీ నిపుణులైన రేడియాలజిస్టులు కూడా నిర్ధారించారు. అందువల్ల క్లినికల్ డయాగ్నసిస్‌లో ఏఐ సామర్థ్యం, దాని కచ్చితత్వాలకు ఇది నిదర్శనంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టీబీ కేసుల నేపథ్యం, సంప్రదాయ రేడియోగ్రఫీతో దాన్ని నిర్ధారించడానికి ఎక్కువ సమయం పడుతున్నందువల్ల ఇది మెరుగైన ప్రత్యామ్నాయం కానుంది. ఈ సందర్భంగా ఆమె ఈ పరిశోధన ప్రభావం గురించి మాట్లాడారు. "టీబీ గుర్తింపులో ఏఐ టూల్ సామర్థ్యం, దాని కచ్చితత్వం చాలా బాగున్నాయి. ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ముఖ్యంగా నిపుణులైన రేడియాజిస్టులు ప్రతిసారీ అందుబాటులో లేని పరిస్థితుల్లో ఇలాంటివి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె చెప్పారు.

కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్ డాక్టర్ చైతన్య ఇసమళ్ల మాట్లాడుతూ, "మానవ నైపుణ్యానికి ఏఐ ప్రత్యామ్నాయం కాలేదు గానీ, ప్రాథమిక పరీక్షల విషయంలో మాత్రం అది చాలా ఆధారపడదగ్గ పరికరంగా ఉపయోగపడుతుంది. అందువల్ల సంక్లిష్టమైన కేసుల్లో లోతుగా పరిశీలించేందుకు అవసరమైన సమయం వైద్యులకు దొరుకుతుంది" అని వివరించారు. వైద్య పరీక్షలను విప్లవాత్మకం చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర పెరుగుతున్న విషయాన్ని ఈ పరిశోధన నిర్ధారిస్తోంది. క్యూఎక్స్‌ఆర్ లాంటి ఏఐ టూల్స్ అంతర్జాతీయ టీబీ గుర్తింపు ప్రమాణాలను అందుకోవడంతో రోజువారీ చికిత్సా విధానాల్లో వాటిని జతచేయడం వల్ల వ్యాధులను త్వరగా గుర్తించి, మెరుగైన చికిత్సా ఫలితాలు సాధించవచ్చు. ఏఐ రోజురోజుకూ మరింత వృద్ధి చెందుతుండడంతో టీబీ లాంటి సాంక్రమిక వ్యాధులపై సమరం మరింత సమర్థంగా చేయొచ్చు. దీనివల్ల మరింత సమర్థమైన చికిత్సలను అందించేందుకు వీలుంటుంది.

# ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న నూతన సీసీ రోడ్డు పనులకు మోక్షం

- అంకం శ్రీనివాస్ చొరవతో పరిష్కారం
- సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): ఏళ్ల తరబడి ఎదురు చూసిన సమస్యకు పరిష్కారం లభించింది. నూతన సీసీ రోడ్డు సమస్యకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ శాశ్వత పరిష్కారం చూపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో సీసీ రోడ్లు పెండింగ్‌లో ఉండటంతో సమస్యను పరిష్కరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్రను కోరారు. ఈ మేరకు కాలనీవాసులతో కలిసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈ రోడ్లను వేయడానికి పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి సీసీ రోడ్లను వెంటనే వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సిఫార్సు పత్రాన్ని కమిషనర్‌కు మంగళవారం అందించామన్నారు. కమిషనర్ వీలైనంత త్వరగా కాలనీలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) హైదరాబాదులో న్యాయవాది మహమ్మద్ ముజ్తబా అలీ పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం న్యాయవాది పై దుండగులు విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు. న్యాయవాదులపై దాడులు సరికాదని, ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితులను శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపి నిందితులకు శిక్ష విధించేల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, బండెల సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్ తదితరులున్నారు.

## కిస్మత్‌పూర్ ఇందిరమ్మ కాలనీలో చలివేంద్రం ప్రారంభించిన నిరుడు శేఖర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): చలివేంద్రాలు వేసవి కాలంలో ఎంతో మంది ప్రజలు సేద తీరడానికి ఉపయోగపడుతాయని నిరుడు శేఖర్ అన్నారు. మంగళవారం కిస్మత్‌పూర్ ఇందిర మ్మ కాలనీలో నిరుడు శేఖర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుడు శేఖర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో చలివేంద్రాలతో ప్రజలు నీరు తాగేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి తగలకుండా చలివేంద్రాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తద్వారా చాలా మంది ప్రజలకు దోహదపడుతుందన్నారు. కాలనీవాసులు స్వామి, రవి, శ్రీధర్, గోవింద్, మన్నె నవీన్, అజయ్, ప్రవీణ్, సాయి, కుమార్, శివ, లక్ష్మణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# బీజేపీలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది : బి మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుగుతున్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నెంబర్ 182,183,184 నందు నిర్వహించిన భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంతారావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ.. ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని అన్నారు, భాజపాలో కుటుంబ, వారసత్వ ఛాయలు ఉండవని, ప్రతి కార్యకర్త ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే భారతమాత ముద్దు బిడ్డలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గున్నల వినోద్, భగవాన్ రెడ్డి, సదానంద్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కొనిచర్ల వినోద్, బీజేవైఎం అధ్యక్షుడు శివాచారి, ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, వేణుగోపాల్, రాజేందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, రేణుక, లక్ష్మీ , నాగమణి, విజయ్, నర్సింగ్ ,సీతారాం బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృాఎతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం హయత్ నగర్ బస్టాండ్ దగ్గర లోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు మెయిన్ రోడ్ లో ఉత్తర వైపు నుండి హయత్ నగర్ వైపుకు వస్తున్న ఆటో, అదే దారిలో వెనక నుండి అతివేగం, జాగ్రత్తగా వచ్చిన లారీ ఆటోను ఢీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఎల్బీనగర్ కాకతీయ నగర్ కాలనీకి చెందిన బుగత ఎల్లయ్య (52)కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ జంగయ్య కు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, ఎల్లయ్య ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృాఎతి చెందాడు. మృాఎతి నీ కొడుకు పరశురాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

## ఆలయంలో పూజలు నిర్వహించిన ఘనాటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్న సామాజిక సంఘ సేవకులు గనాటే రాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ ప్రజలకు సీతారాముల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, విజయ్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను చేపట్టండి

★మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ, బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కమిషనర్ వెంకట్రామ్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక కాలనీ ప్రజలతో కలిసి జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో ప్రయాణానికి ఆటంకం కలుగుతుందన్నారు. బృందావన కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ వేసి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.